www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 15 డిసెంబర్ 2022 5 కాకినాడ

రెన్యువల్ కోసం కాంట్రాక్ట్ లెక్చరర్ల వినతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ రెన్యువల్ గడువు జనవరితో ముగుస్తున్నందున వెంటనే పునరుద్ధరించాలని కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు గొర్ల మాణిక్యం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకట నలో ఫిబ్రవరిలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ మార్చి నెలలో థియరీ పరీక్షలు అనంతరం స్పాట్ వాల్యుయేషన్ ఉన్నందున ప్రభుత్వం వెంటనే రెన్యువల్‌నుయ పునరుద్ధరిం చా లన్నారు. కళాశాలలో మూడు వంతులు మంది కాంట్రాక్ట్ లెక్చరర్ ఉన్నందున విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చర్యలు తీసుకోవా లన్నారు. జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేసి హామీని నిలుపుకోవాలని ఆ ప్రకటనలో జిల్లా నాయకులు పి.రామకృష్ణ, ఎం.సత్య నారాయణ, కుమార్ రాజా, భాస్కర్ కోరారు.

రబీ సాగుకు దుక్కి దున్నుతున్న రైతు

రబీకి సన్నద్ధం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఒకవైపు పూర్తి కాని తొలకరి పంట కోతలు, పూర్తి కానీ ధాన్యం కొనుగోలు మరోవైపు ఐజీవల మాండూస్ తుఫాన్ వల్ల చల్లచల్లని వాతావరణం నేప థ్యంలో రైతులు దాళ్వా పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు. సామర్లకోట మండల పరిధిలో సామర్లకోట మున్సిపాలిటీతో పాటు పీబీ దేవం, జి.మేడపాడు, జి.కొత్తూరు, వేట్లపాలెం, ఉండూరు, హుస్సేన్‌పురం, అచ్చంపేట, కాపవరం, పి.వేమ వరం, మాధవపట్నం గ్రామాల్లో వరి కోతలు పూర్తి కాగా.. రైతులు దాళ్వా పంటకు దాళ్వా వరి సాగులో భాగంగా వెదజల్లు పద్ధతికి ప్రాధాన్యమిస్తున్నారు.

అయితే వరి నాట్లు ఆలస్యంగా వేయడంతో నవర, పవర, చంద్రంపాలెంలోనే రాయపురం, బోయనపూడి గ్రామాల్లో వరి కోతలు పూర్తి కాలేదు. దీనికి తోడు 'మాండూస్' తుపాను వల్ల ఈ గ్రామాల్లో ఐజీవల కురిసిన వర్షాల కారణంగా పంట పూర్తిగా పంట నీటిలో మునిగిపోయింది. కొన్ని గ్రామాల్లో వరినాట్లు ఆగస్టు 15 తరువాత వేయడంతో పంట ప్రస్తుతం కోతకు వచ్చింది. ఇప్పటికే వరి వెదజల్లు కోతలు చేసిన రైతుల పంట పొలాల్లో ఉండిపోవడంతో వర్షాలకు ధాన్యం తడిసిపోయింది, ధాన్యం మొలకలు వచ్చిందని నవర రైతు శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా మండల పరిధిలో 24 వేల ఎకరాల్లో దాళ్వా వరి సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. పెద్దాపురం నియోజక వర్గంలో ఎక్కువగా వేట్లపాలెంలో వెదజల్లు పద్ధతి, నారు మడులు తయారీపై దృష్టి పెట్టారు. దాళ్వా సాగుకు, గోదావరి జలాలు ఉండడం దీనికి వర్షాలు తోడు కావడంతో పొలాలను దమ్ములు చేసి వెదజల్లు పద్ధతిలో సాగుకు సిద్ధమవుతున్నారు. గత ఏడాది ధాన్యం విక్రయించిన సమయంలో 21 రోజులు దాటాక రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము చేసుకోలేక పోయారు. ఎదజల్లే పద్ధతితోనే రైతులకు మేలు జరుగుతుంది. రబీ సీజన్లో రైతులు 90 శాతం మంది అధిక దిగుబడి ఇచ్చే భోండాలు రకం సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఖర్చు తగ్గుతుందని, దాళ్వాలో ఎక్కువ మంది రైతులు వెద జల్లే పద్ధతికే ప్రాధా న్యత ఇస్తున్నారు. వరి కోత మెషీన్లు మరింత అందుబాటులోకి తీసుకు రావలసిన అవసరం ఉంది. ధాన్యం సొమ్ము 21 రోజుల్లో రైతుల అకౌంట్‌లో జమ అవ్వాల్సి ఉంది. ధాన్యం కోత మెషీన్లు అందుబాటులో లేక పోవడం వల్ల కొంత మంది రైతులు కోతలు పూర్తి చేసుకోలేక పోయారు.

24 వేల ఎకరాల్లో దాళ్వా సాగు

మండల పరిధిలోని 18 గ్రామాల్లో 24 వేల ఎక రాల్లో దాళ్వా వరి సాగు చేసే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి పి.పవిత్ర చెప్పారు. ఇప్ప వేట్లపాలెం, జి. మేడపాడు, పీబీ దేవం గ్రామాల్లో వెదజల్లు పద్ధతిలో సాగు ప్రారంభించారు. మండలంలో 70 శాతం వరకు ఇలానే సాగు జరుగుతోంది. నవర, పవర, చంద్రంపాలెం గ్రామాల్లో వరి కోతలు పూర్తి కాలేదు. మొత్తం మీద తొలకరి సాగులో ఇబ్బందులు పక్కన పెట్టి రైతులు రబీ సాగుకు సన్నద్ధం అవుతున్నారు.

పెద్దబ్రహ్మ దేవంలో మడిలో తయారీగా ఉన్న వరి నారు

పెద్దాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలో అంగన్‌వాడీలు

2వ రోజుకు అంగన్‌వాడీల నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

రాజకీయ వేధింపుల కారణంగా తొలగించబడిన అంగన్‌వాడీ వర్కర్ బ్రహ్మమణి ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం రెండవ రోజు కూడా కొనసాగాయి. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ఈ నిరాహార దీక్షా శిబిరాన్ని సామర్లకోట ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అమలావతి, నాగమణిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దాపురం ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీలు చేపట్టిన ఈ ఆందోళనకు సామర్లకోట అర్బన్ ప్రాజెక్టు యూనియన్ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామ న్నారు. అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు కూడా సిద్ధమన్నారు. తొలగించిన బ్రహ్మమణిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూని యన్ కార్యదర్శి దాడి బేబీ,జాగారపు సూర్యకుమారి, తులసి, గీత, దీవెన, వరలక్ష్మి, అచ్చియమ్మ, వనకుమారి, వసంత, ఎం.వరలక్ష్మి, రాజేశ్వరి, నాగ వేణమ్మ, నాగసూరి, హైమావతి, బుజ్జి, నాగమణి, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు. నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

పెరుమాళ్లపురంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కేంద్రీకృత వంటశాల

నేడు పౌష్టిక అల్పాహార పథకం ప్రారంభం

ప్రజాశక్తి,అన్నవరం(తొండంగి)

తొండంగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అరబిందో ఫార్మా, హరే రామ మూవీమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచితంగా అందించే పౌష్టికాహార అల్పాహార పథకాన్ని రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా గురువారం ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఇందుకోసం మండలంలోని పెరిమాళ్లపురం వద్ద రూ.12 కోట్లు వ్యయంతో నిర్మించిన కేంద్రీకృత వంటశాల ప్రాజెక్టు ద్వారా ప్రతిరోజు ఉదయం 8:30 గంటల కల్లా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం పంపిణీ చేస్తారని తెలిపారు. దీనివలన మండ లంలోని 38 గ్రామాల్లో ఉన్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాలలోని 6000 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల డ్రాపౌట్స్ తావుండదని అరబిందో ఫార్మా నిర్వాహకులు తెలిపారు.

ఇంధన పొదుపు అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ

ఇంధన పొదుపు అందరి బాధ్యత అని, ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్స వాలలో భాగంగా బుధవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్‌లో. ఇంధన పొదుపు ఆవశ్యకతపై అవగాహన ర్యాలీని కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభిం చారు. బాలాజీ చెరువు కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంధన పొదుపు చర్యల సమాచారంతో ముద్రించిన ప్రచార పత్రాలను కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఇంధన పొదుపు అంశంపై పెయిం టింగ్, వ్యాసరచన, వక్తత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం వల్ల విద్యుత్ ఆదా అవుతుందని, ఇళ్లలో వీలైనంత వరకు విద్యుత్‌ను ఆదా చేసే స్టార్ రేటెడ్ ఉపకరణాలను ఉపయోగించాలన్నారు. పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించే కర్బన ఉద్గారాలను నియంత్రించేందుకు ఇంధనాన్ని ఆదా చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఇఇ జి.ప్రసాద్, డీఈఈలు టి.విష్ణుమూర్తి, ఎల్ఎల్ఎన్ కిరణ్, ఏఈలు, విద్యుత్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఇలక్కియ

దళారుల మాటలు
రైతులు నమ్మొద్దు
జిల్లా వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రైతులు ధాన్యం అమ్మకాల్లో దళారులు మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ సూచించారు. మండలం లోని సిరిపురం ఆర్‌బికెలో జరిగిన రైతు సమావే శానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసాకేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని రైతులకు వివరిం చారు. ధాన్యం తరలింపు ఛార్జీలు, హమాలీ ఛార్జీలు ప్రభుత్వం రైతు అకౌంట్‌లో జమ చేస్తారన్నారు. సమావేశంలో డిప్యూటీ సెరికల్చర్ ఆఫీసర్ బి భీమరాజు, జెడిఏ ఆఫీస్ ఏఓ గాయత్రి, ఇన్‌చార్జ్ ఎడిఎ గంగాధర్, ఎఓ బి.జ్యోతి, బి.మణికంత, రైతులు పాల్గొన్నారు.

పట్టాభి ఆగ్రో పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

'పట్టాభి' కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలోని పట్టాభి అగ్రో ఫుడ్స్ పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్వ హిస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం కార్మికులు పరిశ్రమ గేటు ముందు నిరసన ఆందోళన చేపట్టారు. 14 ఏళ్ల పాటు ఈ పరిశ్రమలో పనిచేసిన కార్మికులను కార్మిక చట్టాలు అమలు చేయమని అడిగినందుకు పనిలో నుండి తొలగించడం అన్యాయమన్నారు. కరోనా సమయంలో కూడా ఎంతో కష్టపడి పని చేశామన్నారు. ఆ కృతజ్ఞత కూడా లేకుండా నిర్ధాక్షిణ్యంగా తొలగించా రన్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కొనసాగు తుందన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు దేవాబత్తుల రమేష్‌బాబు, బేదం పూడి పెదబాబు, కొమ్ము వర ప్రసాద్, పెంకే శ్రీను, కందా శివ, కుందేటి జాన్, యోహాన్ రాజు, కె.బాలరాజు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ ఆటోలతో బహుళ ప్రయోజనాలు

కొనుగోలుదారులు, ఆర్థిక సంస్థలతో వర్క్ షాప్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

విస్తరిస్తోన్న కాకినాడ వంటి నగరాలలో కాలుష్య రహితమైన ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పేర్కొన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కాకినాడ ఈ- మొబిలిటీ ప్రాజెక్టుపై డీప్ డ్రైవ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న రీసెర్చ్ ట్రయాంగిల్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌టిఐ) కాకినాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా ఈ ఆటోలు నడిపేం దుకు ఇప్పటికే 75 మంది మహిళలకు శిక్షణ కూడా ఇచ్చారు. వీరిలో 23 మంది డ్రైవింగ్ లైసెన్సులు కూడా పొందారు. వీరంతా ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసి స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా ఆర్థిక సంస్థలు, అధికా రులు, బ్యాంకర్లు సంబంధిత వర్గాలతో ఈ సదస్సు ఏర్పాటయింది. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే శిక్షణ, లైసెన్సులు పొందిన మహిళలు ఆటోలు కొనుగోలు చేసి స్వయం ఉపాధి దిశగా ముంద డుగు వేయాలని కోరారు. పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ ఆటోల నిర్వహణ ఖర్చు కూడా చాలా తక్కువ ఉంటుంద న్నారు. కాకినాడ నగరంలోని బాలికలు, యువతులను పాఠశాలలు, కళాశాలలకు ఈఆటోలపై తీసుకువెళ్లేందుకు ఉపయోగించు కుంటే మహిళ లకు ఉపాధి మెరుగవుతుందన్నారు. ఎలక్ట్రిక్ ఆటోల నిర్వహణలో భాగంగా నగరంలోని కొన్ని ముఖ్య కూడళ్లలో చార్జింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తా మన్నారు. కొనుగోలుదారుల సందేహాలను ఆర్‌టిఐ సంస్థ ప్రతినిధులు, ఆర్థిక సంస్థలు నివృత్తి చేశాయి. ఆర్‌టిఐ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డీజిల్ ద్వారా కిలోమీటర్ కు ఆరు రూపాయలు అయ్యే ఖర్చు ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా సుమారు రెండు రూపాయల వ్యయం మాత్రమే అవుతుందన్నారు. కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రసాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ నరసింహ మూర్తి, ఆర్టిఐ సంస్థ ప్రతినిధులు క్రితిక, ఆకాష్, కిరణ్, భారతి,ప్రసన్న, మహేంద్ర, మయూరి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ కొండబాబు

'చంద్రబాబుతోనే సంక్షేమ పాలన'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజా సంక్షేమ పాలన కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు తెలిపారు. వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 8వ డివిజన్‌లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఒమ్మి బాలాజీ, డివిజన్ నాయకులు సీకోటి అప్పలకొండ, బడే సత్యరావు, రెడనం కష్ణారావు, చొక్కా బాబురావు, తంగినబోయ రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (అభయ) వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డేని పురస్కరించుకుని, స్త్రీలపై హింస, స్త్రీలపై మతాలు, సాధికారతపై ప్రభావం అనే అంశంపై పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ పి.రవికుమార్, కోఆర్డినేటర్ పి.ఎన్. ఎస్. లక్ష్మి, ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎస్.శ్వేతా రాధా పాల్గొని, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (అభయ) ప్రాముఖ్యత, విధి విధానాలు తెలియజేశారు.

ఆటస్థలం కోసం విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

ఉప్పాడ ఉన్నత పాఠశాల ఆటస్థలాన్ని రక్షించాలంటూ విద్యార్థులు బుధవారం ధర్నా నిర్వహించారు.తొలుత హైస్కూల్ నుంచి ఉప్పాడ రింగు రోడ్డు వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హైస్కూల్‌కు ఆటస్థలం కేటాయించాలని నినదించారు. వీరికి మాజీ ఎంఎల్‌ఎ వర్మ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారమే హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను నిర్మించాల న్నారు. ఉప్పాడ హై స్కూల్‌కు ఆట స్థలం లేకుండా చేయడం తగదన్నారు. కేంద్ర నిబంధనల ప్రకారం కోస్టల్ రెగ్యులరీటీ జోన్‌లో 200 మీటర్లు దగ్గరలో ఎలాంటి నిర్మాణం ఉండరాదన్నారు. ఈ కారణంగా గతంలో హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నిర్మాణం అప్పట్లో ఆగిందన్నారు. టిడిపి హయాంలో కేంద్రంతో మాట్లాడి కళాశాలను తిరిగి మంజూరు చేయించారన్నారు. దీనికి ఉప్పాడలో భూమిని కేటాయించారని తెలిపారు. అప్పటి రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారన్నారు. పిల్లర్స్ వేసిన సమయంలో విద్యార్థులు ఆటస్థలం కోసం తమ దృష్టికి తీసుకొచ్చా రన్నారు. దీంతో కొంత భూమిని ఆటస్థలంగా వదిలేసి మిగిలిన భూభాగంలో నిర్మాణం చేసి కళాశాలను ప్రారంభించారన్నారు. ఇదే ప్రజా ప్రతినిధులు అప్పుడు నిర్మాణం నిలిపేయాలని స్టే తెచ్చారన్నారు. ఆ సమయంలో కళాశాలకు కొంత స్థలం, స్కూలుకు కొంత స్థలం కేటాయించారన్నారు. ఇప్పుడు వారే పాఠశాల స్థలంలో హాస్టల్ నిర్మాణం ప్రారంభిచండం తగద న్నారు. పాఠశాలకు ఆటస్థలం ఉంచి మిగిలిన భూమిలో నిర్మాణం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో అనిశెట్టి సత్యానందరెడ్డి, సూరడ రాజు, సురాడ నాగేశ్వరరావు, చొక్కా దావీద్, బి.నాగేశ్వరరావు, ఆర్.సనపయ్య, భూషణం, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు మాట్లాడారు. ఆట స్థలాన్ని లేకుండా నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదన్నారు. గతంలో ఆట స్థలంలో నిర్మాణ చేపడుతున్నప్పుడు స్టే తెచ్చిన నాయకుడు ఏమయ్యారని ప్రశ్నించారు. ఆట స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని ఆ నాయకుడిని కోరారు. అనంతరం సర్వే చేసేందుకు వచ్చిన అధికారులతో ఆయన మాట్లాడి వెనక్కి పంపించారు. ఆయన వెంట ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీజాన్, పూర్వ విద్యార్థులు ఉన్నారు.

హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ, టిడిపి నాయకులు

సాయిచంద్ర కాలనీలో రిలే దీక్షలకు మద్దతు తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

సుంకరపాలెంలో దీక్షలకు కెవిపిఎస్ మద్దతు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం సాయి చంద్రకాలనీలో అధికారులు దౌర్జన్యంగా తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని యథా స్థానంలో ప్రతిష్ఠించాలని సాయిచంద్ర కాలనీవాసులు దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండో రోజు కెవిపిఎస్ నాయకులు మద్దతు పలికారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కెవిపిఎస్ అధ్య క్షులు విప్పర్తి శ్రీనివాసరావు, మురాల రాజేష్, పులుపకూర కృష్ణ, ఎం.టి.రాజు, మండల బీఎస్పీ అధ్యక్షులు కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యుటిఎఫ్ ఏలేశ్వరం మండల యూనిట్ నూతన కార్యవర్గ ఎంపిక జిల్లా కార్య దర్శి జట్ల సోమరాజు ఆధ్వ ర్యంలో జరిగింది. నూతన అధ్యక్ష, కార్య దర్శులుగా ఎ.ఆదివిష్ణు, ఎస్.సంజీవ్, గౌరవ అధ్యక్షులుగా జి.సుం దరరావు, సహ అధ్యక్షు లుగా ఎస్ గణపతి రావు, పి గంగాభవాని, కోశాధికారిగా కె.రవి, సహ కార్యదర్శులుగా గంగాధర రావుదొర, ఎంవి రమణ, ఎస్.రాజు, టీ మురళీకృష్ణ, జే అప్పారావు, బి రాంబాబు, డి నాగేంద్రప్రసాద్, కె.చిన్నా రావు, ఆర్.నాగేంద్రరావు, ఎస్.కష్ణవేణి మండల ఆడిటర్‌గా వి.విశ్వ నాథ్ జిల్లా కౌన్సిలర్లు ఎస్ రాజశేఖర్, పి.అప్పన్నబాబు, కె.ప్రభాకర్, ఎంవివిఎస్ గిరీశ్వ రరావు, ఆర్.కాశీ, ఏ దీపిక ఎంపికయ్యారు. కార్యక్రమంలో యూటీఎఫ్ సీని యర్ నేత మెతకాని రాంబాబు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ కార్యదర్శి జోగిరాజు జహీరుద్దీన్ జిల్లా కార్యదర్శులు ఎంవి సాయిరాం, నూకరాజు జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎస్ ఉపాధ్యక్షుడు పివివి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏ ఆదివిష్ణు, ఎస్ సంజీవ్

వ్యాపారులకు ఎడిసి జరిమానా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చెత్తను రోడ్లపై వేయొద్దని ఎన్నిసార్లు హెచ్చరించినా పెడచెవిన పెడుతున్న వ్యాపారుల తీరుపై కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అసహనం వ్యక్తం చేశారు. ఐదుగురు వ్యాపారులకు రూ.1200 జరిమానా విధించారు. మంగళవారం ఆయన పారిశుధ్య తనిఖీలో భాగంగా 36వ డివిజన్ పరిధిలోని 11వ సర్కిల్లో పర్యటించారు. కలెక్టరేట్, ఆర్ఆర్ రోడ్, సిబిఎం రోడ్, ప్రాంతాలలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఒక టీ దుకాణం వద్ద వాడిపడేసిన టీ గ్లాసులు, మరో మెడికల్ షాప్ దగ్గర చెత్తను రోడ్లపై పడ వేయటాన్ని గుర్తించారు. మరికొన్ని చోట్ల కూడా ఇదే పరిస్థితి కనిపించడంతో అదనపు కమిషనర్ మండిపడ్డారు. ఇందుకు బాధ్యులైన ఐదుగురికి రూ 1200 జరిమానా వేశారు. మరోసారి ఇదే పరిస్థితి కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిసి నాగ నరసింహారావు హెచ్చరిం చారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కార్టూన్ 'నిజం'

పి.మల్లవరంలో బెలూన్లు వదిలి సైన్స్ ఫెయిర్ ప్రారంభిస్తున్న నాయకులు.

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలో మండల కేంద్రాల్లో జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం ఆయా మండలాల పాఠశాలల విద్యార్థులు మండలస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతూ వివిధ అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించారు. న్యాయ నిర్ణేతలు ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రౌతులపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ్ మూర్తి ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మిలు మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి మాట్లాడారు. విద్యతో పాటు అన్ని రంగాలను రాణిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ, ఎస్‌సి నాయుడు హెచ్‌ఎం గాడికొండ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం పి. మల్లవరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మోకా ఉమ అధ్యక్షతన ఎంఇఒ మంగాయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టుల వైద్యాజ్ఞానిక ప్రదర్శనను గురువారం ఎంపిపి రాయుడు సునీత ప్రారంభించారు. జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నా రాయణ దున్న జనార్ధనరావు, రాయుడు గంగాధర్, ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, కొపనాతి నాగరాజు, దున్న రాంబాబు ధూళిపూడి వెంకటరమణ, పిడి చంద్రశేఖర్ గాలిలోకి బెలూన్లను వదిలి సందడి చేశారు. తాళ్లరేవు జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని తయారుచేసిన ఫ్లోర్ క్లీనింగ్ రోబోట్ పలువురిని ఆకర్షించింది. **పెద్దాపురం** డెన్నిస్, బచ్చు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శనలను మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి,వైస్ ఎంపిపి మిరియాల రాజాలు ప్రారంభించారు. సాయంత్రం ఎంఇఒ సిహెచ్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో విజేత లకు, పాల్గొన్న విద్యార్థులకు ప్రజాప్రతినిధులు సర్టిఫికెట్లు, బహుమ తులు అందజేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ జ్యోతిర్మయ్, సత్యనారాయణ, కిరణ్ కుమార్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి రవీంద్ర,జాన్ కెనడి, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **(జగ్గంపేట)** కిర్లంపూడి లోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైద్య విజ్ఞాన సదస్సులో ఎంపిపి తోట రవి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టులను పరిశీలించారు పర్యావరణం ఆరోగ్యం పరిశుభ్రత సాఫ్ట్వేర్ రంగాలలో నైపుణ్యత కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని దేశానికి ఉపయోగపడాలన్నారు. కిర్లంపూడి సొసైటీ చైర్మన్ చదలాడు బాబీ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యత ఇటువంటి సదస్సుల ద్వారానే బయటకు వస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపియ బుడ్డోడు గణపతి, ఎంఈఓ జోసెఫ్, మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు

పెద్దాపురంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఐఎస్‌టి భాగాన్ని సందర్శిస్తున్న వీసీ పసాద్ రాజు

విద్యార్థులకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - కాకినాడ

బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని జెఎన్‌టియుకె ఉపకులపతి జివిఆర్ ప్రసాద్ రాజు సూచించారు. విభాగాల సందర్శనలో భాగంగా బుధవారం యూనివర్శిటీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్టి) విభాగాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అందు బాటులో ఉండడం, ఐఎస్టి ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు, వర్క్ షాప్, ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేయిస్తున్న తీరు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విభాగాలలో మౌలిక వసతుల కల్పన, సాంకేతికతో కూడిన బోధన, పరిశ్రమల సందర్శన తదితర అంశాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నా మన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు ఎళ్లవేళలా అందు బాటులో ఉండాలని, విభాగాలలో అందుబాటులో లేని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం విభాగంలో అందు బాటులో లేని సిబ్బంది నుండి వివరణ తీసుకోవాల్సిందిగా ఐఎస్టి డైరెక్టర్ ఎ.గోపాలకృష్ణను ఉపకులపతి ఆదేశించారు. ఆయన వెంట రిజిస్ట్రార్ ఎల్. సుమలత, విభాగాధిపతులు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిమ్నాస్టిక్స్‌లో పల్లవికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ద్వితీయ స్థానం సాధించిన పల్లవి

ఆంధ్రప్రదేశ్ క్రీడా సాదికార సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జిమ్నాస్టిక్స్ లీగ్ పోటీల్లో లం రాయభూపాల పట్నంకు చెందిన మన్యం పల్లవి అండర్-9 కేటగిరిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీత, ఇన్‌చార్జ్ చీఫ్ కోచ్ సతీష్, వైజాగ్ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదీప్ జైన్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆర్.వి ఆర్ విట్టల్, సాప్ సీనియర్ జిమ్నాస్టిక్స్ కోచ్‌లు సురేష్,ఎల్వి రమణ, మనోహర్ పల్లవిని అభినందించారు.

జిమ్నాస్టిక్స్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బహుమతులు అందుకుంటున్న విజేత

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో జిమ్నాస్టిక్స్ హాలులో జరిగిన విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల లీగ్ పోటీలను కాకినాడ జిల్లా సిఇఒ సునీత ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి తుర్పు గోదావరి, విశాఖ జిల్లాల నుంచి 100 జిమ్నాస్టిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్- సునీత, ఇంఛార్జ్ చీఫ్ కోచ్ సతీష్, వైజాగ్ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రెసి డెంట్ సుధీష్ జైన్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆర్‌విఆర్ విట్టల్ సాప్ సీనియర్ జిమ్నాస్టిక్స్ కోచ్‌లు సురేష్, ఎల్‌వి రమణ, మునోవర్ పాల్గొన్నారు.

తాపేశ్వరంలో ప్రజలతో మాట్లాడుతున్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల

పలు చోట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జిల్లాలో పలుచోట్ల బుధవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బం దులు తెలుసుకున్నారు. **మండపేట** తాపేశ్వరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు చుక్కన సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు హాజరయ్యారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ తాపేశ్వరం బైపాస్ రోడ్డు కోసం గత ప్రభుత్వ హయాంలోనే రైతుల నుంచి భూమిని సేకరించామన్నారు. బైపాస్ రోడ్డు పనులు చేపట్టాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు కరెంట్ బిల్‌తో లింక్ పెట్టి సామాన్యులకు అవి దక్కకుండా అన్యాయం చేస్తోందని విమర్శించారు. గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీను, మాజీ ఎంపిపి గోసాల సుజాత ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, కార్యకర్తలు పాల్గొన్నారు. **రామచంద్రపురం** వైసిపి పాలనలో అధిక ధరలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని టిడిపి నాయకులు హరీష్ మాధుర్, రెడ్డి సుబ్రహ్మణ్యం లు విమర్శించారు. టిడిపి చేపట్టిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గంగవరం మండలం కోట గ్రామంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ గంటి హరీష్ మాధుర్ పర్యటించి ప్రసంగించారు. కార్యక్రమంలో గంగవరం మండల పార్టీ అధ్యక్షులు మరివాడ చిన్నికష్ణ, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు మేడిశెట్టి రవికుమార్, రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, సలాది రమేష్, ములకల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** ధాన్యం కొనుగోలు సంబంధించి ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ విమర్శించారు. బుధవారం రాజోలులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బోళ్ల పాల్గొన్నారు.

థాయ్ బాక్సింగ్‌కు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-రాజోలు



విద్యార్థిని గ్లౌజ్ కిట్ అందజేస్తున్న దృశ్యం

లక్కవరం మంగెన గురయ్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థిని మందపాటి మనీష కు చింతపల్లి లో జరిగిన సెలక్షన్స్ లో, స్టేట్ లెవెల్ థాయ్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ డా.బి.మధు కుమార్ తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ మంగెన వెంకట సత్య ప్రసాద్ , డా.మధు కుమార్ సలహా మేరకు కుమారి మనీష కు బాక్సింగ్ గ్లౌజుల కిట్ స్వయంగా కొని ఆమెకు బహుమతిగా అందజేసి, ఈ నెల 21 నుంచి డాక్టర్ వైఎస్ఆర్ జిల్లా, కడప లో జరిగే స్టేట్ లెవెల్ సెలక్షన్స్ కు అర్హత సాధించి తిరిగి రావాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ నాయుడు, ఇంటర్ ప్రిన్సిపాల నూక రాజు, అధ్యాపకులు మనీష కు అభినందనలు తెలియ జేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

సిఎం కప్ జోనల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఎ.పి. సి.ఎం.ప్రైజ్ మనీ క్రికెట్ జోన్--2 జోనల్ స్థాయి టోర్నమెంట్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి సెట్రాజ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డి.ఎస్.సునీత వారు ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో జోన్ -2లో గల ఉమ్మడి, ఉభయ గోదావరి జిల్లాల నుంచి 91 మంది క్రీడాకారులు 14కోచ్‌లు, మేనేజర్లతో కలిపి మొత్తం 105 మంది (ఒక జిల్లా జట్టుగా 15 మంది చొప్పున) హాజరయ్యారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇన్‌చార్జి చీఫ్ కోచ్ సతీష్ కుమార్, సిద్దార్థ రెడ్డి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మెడీకవర్ హెల్త్ వెంకట్రావు, సైనిక్ వెల్ ఫేర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా కోచ్‌లు వి.ఆర్.రుద్ర, బాస్కెట్ బాల్ కోచ్‌బీ ఎస్.సురష్, జిమ్నాస్టిక్స్ కోచ్ ఎల్.సత్యగోపాల్, టెన్నిస్ కోచ్‌బీ పి.బి.నాగేంద్ర కుమార్, హాకి కోచ్, బి.దీపక్ ఆకాష్ హాజరయ్యారు.

నాకౌట్ మ్యాచ్ ల వివరాలు

1) కాకినాడ జిల్లా (కాకినడ అర్బన్ నియోజక వర్గం) జట్టు.. ఎన్.టి.ఆర్. జిల్లా జట్టుపై గెలిచింది. **స్కోర్** : కాకినాడ జిల్లా :101/7 (15- ఓవర్లు) ఎన్.టి.ఆర్. జిల్లా: 99/7 (15-ఓవర్లు) **2)** పశ్చిమగోదావరి జిల్లా జట్టు, కృష్ణా జిల్లా జట్టుపై గెలిచింది. **స్కోర్ :** పశ్చిమ గోదావరి జిల్లా: 84/4 (12-ఓవర్లు) కృష్ణా జిల్లా: 83/6 (12- ఓవర్లు) **3)** తూర్పు గోదావరి జిల్లా (కొవ్వూరు నియోజక వర్గం) జట్టు, ఏలూరు (పోలవరం నియోజక వర్గం) జిల్లా జట్టు పై గెలిచింది. స్కోర్ : తూర్పు గోదావరి జిల్లా: 99/3 (10.4 ఓవర్లు) ఏలూరు జిల్లా 98/4 (12 ఓవర్లు) **4)** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జట్టు నేరుగా బై ద్వారాసెమీస్‌కి ప్రవేశించింది.

నేటి సెమీస్ మ్యాచ్ లు

మొదటి సెమీస్: కాకినాడ జిల్లా (కాకినడ అర్బన్ నియోజకవర్గ) జట్టు పశ్చిమగోదావరి జిల్లా జట్టుతో తలపడనుంది.

రెండవ సెమీస్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జట్టు తూర్పు గోదావరి జిల్లా (కొవ్వూరు నియోజక వర్గం) జట్టుతో తలపడనున్నాయి.

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్

ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ. సతీష్‌కుమార్

తాళ్లరేవులో గడప గడపకూ..

ప్రజాశక్తి - తాళ్ళరేవు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాళ్ళరేవు సచివాలయం వన్ పరిధిలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా గుత్తుల వారిపాలెం గంగాలమ్మ గుడి వద్ద నుంచి రహదారి నిర్మించాలని, శ్రీరంగనాయక పురంలో డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు కోరారు. ఆయన వెంట ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, ఎంపీటీసీ చిట్టూరి లలిత పద్మ, వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, ఆకుల వెంకన్న, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి నాగరాజు, సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు, వెంటపల్లి నూకరాజు, పినపోతు కామేశ్వరరావు,పేర్ని ఆదినారాయణమూర్తి, విశ్రాంత జిడిపి సూర్యనారాయణరాజు, చలపతి, మోహన్ పాల్గొన్నారు.

బోస్‌కు ఎంఎల్ఎ టిక్కెట్టు ఇవ్వాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిడిపి ప్రత్తిపాడు టిక్కెట్టును పైల సుభాష్ చంద్రబోస్‌కు ఇవ్వాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు రోంగల సూర్యారావు కోరారు. ఈ మేరకు ఏలేశ్వరం టిడిపి కార్యాలయంలో బుధ వారం సూర్యారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని వెనుక బడిన వర్గానికి చెందిన బోస్‌కు టికెట్ కేటాయించాలన్నారు. ఇప్పటివరకు ప్రత్తిపాడు ఎంఎల్ఎ సీటు బీసీలకు కేటాయించ లేదని, ఇప్పటికైనా వెనకబడిన వర్గాలకు సీటు కేటాయిం చాలని కోరారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న పైల సుభాష్ చంద్రబోస్‌కు ఈసారి సీటు కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏపూరి శ్రీనివాసరావు, బంక రాజు, ముచ్చి అప్పలరాజు, సారిక శ్రీను, దేవర అప్పారావు, కోక శ్రీని వాస్, యువ నాయకులు పైల అయ్యప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

35 ప్లస్ టెన్నిస్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

స్థానిక లిటరరీ అసోసియేషన్ గ్రౌండ్‌లో ఈనెల 10న ప్రారంభమై 5 రోజులపాటు జరిగిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుండి 140 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో టెన్నిస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు పసల పద్మ రాఘవరావు, రాజా సూరిబాబు రాజులు మాట్లాడుతూ 65 ప్లస్ సింగిల్స్ పోటీలో ఎం.సురేష్ విన్నర్‌గా, ఎ.సురేష్ రన్నర్ గా విజయం సాధించారు. 65 డబుల్స్ పోటీలో డాక్టర్ గిరి, డాక్టర్ రవిలు విన్నర్స్‌గా, ఏ.సురేష్, ఏ.బాబ్జిలు రన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. 55 ప్లస్ సింగిల్స్ విభాగంలో సిహెచ్ వి పాండు రంగారావు విన్నర్‌గా, పి సాయి బాబా రన్నర్‌గా విజయం సాధించగా 55 ప్లస్ డబుల్స్‌లో కె.మెహర్ ప్రకాష్, కె.ఆర్.అరుణ్ కుమార్‌లు విన్నర్స్‌గా ఆర్.వి రమణ రాజు, కె మధుకర్ లు రన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. 45 ప్లస్ సింగిల్స్ విభాగంలో నీలకంఠ దామ్రే విన్నర్‌గా, డి సతీష్‌బాబు రన్నర్‌గా విజయం సాధించగా... 45 ప్లస్ డబుల్స్ విభాగంలో కృష్ణ దేవేంద్ర, డి సతీష్ బాబులు విన్నర్స్‌గా, నీలకంఠ దామ్రే, ఎం రవిశంకర్‌లు రన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. 35 ప్లస్ సింగిల్స్ విభాగంలో సందీప్ పవార్ విన్నర్‌గా, జయేస్ సోలంకి రన్నర్‌గా విజయం సాధించగా 35 ప్లస్ డబుల్స్‌లో జి.సతీష్ కన్నన్, బిజి నవీన్ కన్నన్‌లు విన్నర్స్‌గా సందీప్ పవార్, వినయ్ పర్కోనిల్‌లు రన్నర్స్‌గా విజయం సాధించారన్నారు. విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరి బాబు రాజు, టెన్నిస్ క్లబ్ ప్రతినిధులు పసల పద్మ రాఘవరావు, రావు ప్రభాకర్‌రావు బహుమతులు అందజేశారు.

రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.109.11 కోట్ల జమ

రాజమహేంద్రవరం : రైతుల బ్యాంకు ఖాతాలకు ఇప్పటి వరకూ రూ.109.11 కోట్లను జమ చేశామని జెసి తేజ్ భరత్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3.23 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యం కాగా బుధవారం నాటికి 1268.280 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు.32,105 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ జరిగిందన్నారు.

యానాం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

యానాం : చెకుముకి సంబరాల్లో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వారు ఈ బహుమతులు అందుకున్నారు. గిరియంపేట పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ పాఠశాల జట్టు, నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు వీటిని అందుకున్నారు.

ఆదిత్యలో స్టూడెంట్స్ చార్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజ నీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) స్టూడెంట్స్ చార్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.ఎన్. టి.యు.కె మెకానికల్ ఇంజనీరింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.బాలకష్ణ విచ్చేసి ప్రారంభించారని కళాశాల ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ చార్టర్ వలన విద్యార్థులు ఐ.ఇ.ఐ జర్నల్స్ ఉచితంగా ఉపయోగించు కోవచ్చుని డాక్టర్ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.బాలకష్ణ ఐ.సి.ఇంజిన్లు, విరి బాయిలర్లు అనే అంశంపై వివరించారు. కార్యకమానికి డీన్ పి. రవికుమార్, విభాగాధిపతి వై.కె.ఎస్. సుబ్బారావు, కోఆర్డినేటర్ డాక్టర్ అఖిలేష్‌కుమార్ సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

బ్లాస్టింగ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

ఎస్‌పైడిపాల క్వారీ బ్లాస్టింగ్ ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసు కోవాలని దళిత్ సమాజ్ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎస్ రాజు బుధవారం డిమాండ్ చేశారు క్వారీ ప్రమాదంలో మృతి చెందిన పాలోజు వరహాలు. లక్ష్మీ దుర్గ భవాని కుటుంబాలను పరామర్శించారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్‌కు ఎంపిక

ప్రజాశక్తి - కరప

జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడాకారులను రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక చేసినట్టు పాఠశాల క్రీడల కార్య నిర్వాహ కార్యదర్శి బివిఎస్‌వి ప్రసాద్ తెలిపారు. బుధవారం పెద్దాపురపాడు ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అండర్ 14, 17 బాల బాలికల త్రో బాల్ క్రీడా కారులు ఎంపిక నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ బీరుద సరస్వతి, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులు లంక జార్జి, టీవీఎస్ రంగారావు, హెచ్ఎం పోటీలను ప్రారంభించారు. పోటీలకు 19నియోజకవర్గాల 620 మంది క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు 120 మంది హాజరయ్యారు. అండర్ 14కి 24 మంది, అండర్ 17కి 24 మంది బాలురు బాలికలు ఎంపిక అయ్యారు. వీరు ఈనెల 17న కడప జిల్లా కమలాపురంలో రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14 క్రీడాకారులు పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక వెలమపేట రామాలయ ప్రాంతానికి చెందిన విద్యార్థిని మీసాల భవనా గాయత్రి (20) అదృశ్యంపై స్థానిక పోలీసులు బుధవారం కేసు నమోదయింది. కాకినాడలో ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ తతీయ సంవత్సరం చదువు తున్న తన కూతరు భవనా గాయత్రి కనబడటం లేదని తల్లి దుర్గ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. కుమార్తె అనారోగ్యంతో ఉన్నా నని చెప్పి మంగళవారం కళాశాలకు వెళ్లకుండా ఇంటిలోనే ఉందని తల్లి తెలిపింది. విద్యార్థిని తల్లి దుర్గ మంగళవారం పెదపూడిలో బంధువుల ఇంటికి వెళ్లిగా రాత్రి ఇంటికి వచ్చే చూసే సరికి కుమార్తె గాయత్రి కనిపించక పోవ డంతో సమీపంలో గాలించినా ఫలితం లేక పోవడంతో బుధవారం రాత్రి పోలీసులకు తల్లి దుర్గ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి ఎస్ఐ టి.సునీత దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛ సంకల్పాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ సంకల్పం అవగాహన సదస్సులను విజయ వంతం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మిలు అన్నారు. బుధ వారం స్థానిక 8,9,16,17 వార్డుల పరిధిలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజుల ఆధ్వర్యంలో స్వచ్ఛ సంకల్పం అవగాహన సదస్సు నిర్వహిం చారు. కార్యక్రమంలో అగ్రో డైరెక్టర్ సయ్యద్ కరీంజానీ, త్సలికి సత్య భాస్కరరావు, కౌన్సిలర్ సయ్యద్ అమీనా బీబీ,మెప్మా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న డ్వామా పీడీ, ఎంపిడిఒ

ఉపాధిపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ కెఎస్ గౌరీ కుమారి అధ్యక్షతన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధి కూలీల ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని, ఎం ఎం ఎస్ యాప్‌ను సక్రమంగా ఉపయోగించాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డ్వామా పీడీ కె. మధు సూదన్ ఉపాధి పనుల రికార్డులను పరిశీలించారు. సమావేశంలో ఎపిఒ వి.విశాంతామణి, టిఎలు నాని, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

డ్వామా పీడీకి సత్కారం

డ్వామా పీడీగా బాధ్యతలు చేపట్టి బుధవారం మొదటిసారిగా ఉప్పలగుప్తం వచ్చిన ఎస్. మధుసూదన్‌ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి, ఉపాధి ఎపిఒ వి.రాజామణి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొలమూరి మోహన్ లు ఘనంగా సత్కరించారు.

అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అందరి సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి -మండపేట

పర్యావరణ పరిరక్షణలో అందరిని భాగస్వాములను చేయాలని మున్సిపల్ మేనేజర్ టి. కనకరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్యలు అన్నారు. బుధవారం స్థానిక 11వ వార్డు న్యూ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో క్లాప్ ప్రోగ్రాం వారోత్సవాల సందర్భముగా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పారిశుద్య పర్యావరణ కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సత్తిబాబు పుట్టినరోజు

ప్రజాశక్తి -అయినవిల్లి

రాష్ట్ర బిసి సాధికార సమితి శెట్టిబలిజి కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహం లో బుధవారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ఎంబిసి కమిటి కన్వీనర్ పెండ్రా రమేష్ ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కమిటీ డైరెక్టర్ ఎడ్లపల్లి తుక్కియ్య, కాగిత వీర వెంకట సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

గడప..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. అంగరలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు తదితరులు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు

కులాల మధ్య చిచ్చు పెట్టడం తగదు

ప్రజాశక్తి -అమలాపురం

అన్నదమ్ములు లా ఉన్న మాల మాదిగలు మధ్య చిచ్చు పెట్టడం తగదని మాల మహానాడు దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మాలమహానాడు దళిత ఐక్య వేదిక చైర్మన్ డిబి.లోక్ ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు నాయకులు మాట్లాడుతూ ఆదివారం జరిగిన మాదిగల రాజకీయ చైతన్య సదస్సులో బిసి, ఒసి నాయకులు కల్వకొలను తాతాజీ, కుడిపూడి సూర్యనారాయణ మాదిగ సభ లో మాలలను కించపరిస్తూ మాట్లాడటం మాలల మనోభావాలు దెబ్బతిందని తక్షణమే క్షమాపణ తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జంగా బాబురావు, ఇసుకపట్ల రఘు బాబు, గెడ్డం సురేష్ బాబు, ఉండ్రు బాబ్జి, నక్కా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి -మండపేట

మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో స్వమిత్వ సర్వే జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. 12 గ్రామపంచాయతీలో ప్రతి ఇంటి కొలతలు సేకరించి సర్వే ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన మ్యాపులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు లానే ప్రతి ఇంటి ఆవాసానికి కార్డులు జారీ చేస్తారన్నారు. సోమవారం నుంచిమెర్నిపాడు, వెలగతోడు, పాలతోడు, ఇప్పనపాడు, చిన్న ద్వారపూడి సర్వే వేగవంతంగా జరుగుతుందన్నారు.మిగిలిన గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. సర్వే పూర్తయిన అనంతరం జగనన్న భూ రక్ష శాశ్వత యాజమాన్య ధ్రువపత్రాలు అందిస్తామన్నారు.


OFFICE OF THE MEDICAL OFFICER, PRIMARY HEALTH CENTRE, BANDARULANKA
KONASEEMA DISTRICT
Present:Dr.M.VASU NAIK, M.B.B.S.,
R.C.No.HDS/SA/2022-23, Dated
13 DEC 2022
Sub: PHC, Bandarulanka – PHC HDS Committee – Meeting propo...
15-12-2022 – Communicated – Reg.
1)G.O.Ms.No.120, Dt.22/10/2019 of the Health, Medical & F...
C Welfare(D1)Department.
2)Oral instructions Dt.../12/22 from the President, Mandal Parishad, Amalapuram Mandal, Amalapuram, Konaseema
***
The President, Mandal Praja Parishad, Amalapuram Mandal & Ch... Hospital Development Society Committee, PHC, Bandarulanka is pleased to con... Committee meeting on 15/12/2022 by 11-00 AM in PHC, Bandarulanka.
Hence, the HDS Committee members addressed in the despatch ... hereby requested to attend the said meeting on 15/12/2022 and make it succes...
Medical Officer
Primary Health Cen...
BANDARULANKA
Konaseema Dis...

జిల్లా పేరు మార్చని లెటర్ హెడ్

సర్క్యులర్‌లో మారని జిల్లా పేరు

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

జిల్లాల విభజన నేపథ్యంలో ఏర్పడిన కోనసీమ జిల్లా పేరును డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్పుచేసి నెలలు గడుస్తున్నా కొందరు అధికారుల పాత జిల్లా పేరునే వినియో గిస్తున్నారు. బండారులంక పిహెచ్‌సిలో ఈ సంఘటన వెలుగు చూసింది. ఈ నెల 15 న ఆస్పత్రి డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తయారుచేసిన సర్క్యులర్‌లో లెటర్ హెడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాసు నాయక్ స్టాంప్‌లో గాని జిల్లా పేరును మార్చలేదు. సర్క్యులర్‌ను సరి చేయకుండా సంబంధిత అధికారులకు కూడా పంపడంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్య వైఖరి కనబడుతోంది. దీనిపై డాక్టర్ వాసు నాయక్, ఎంపిహెచ్ఒ శేషుబాబులను వివరణ కోరగా చూసుకోలేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. దీనిపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీనికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఇంటి పన్నుల వసూళ్లపై సమీక్ష

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాకలో ఇంటి పన్నులు వసూలు నేపథ్యంలో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా డిపిఒ వి.కష్ణ కుమారి బుధవారం సమీక్షించారు. తాటిపాక పంచాయతీ కార్యాలయాన్ని ఆమె పరిశీలించి, పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డును అప్‌డేట్ చేయాలని డిపిఒ ఆదేశించారు. గ్రామపంచాయతీకు ఆదాయ వనరులు కూడడంలో ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజోలు ఇఒపిఆర్డి జి.భీమారావు, పంచాయతీ సర్పంచ్ కోటిపల్లి రత్నమాల,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గన్ని విష్ణుకి మాతృ వియోగం

ప్రజాశక్తి - ఆలమూరు

పెనికేరు టిడిపి సీనియర్ నాయకులు గన్ని రామన్న చౌదరి (విష్ణు)కి మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి గన్ని సావిత్రమ్మ (90) అనారోగ్యంతో బుధవారం తుది శ్వాస విడిచారు. సావిత్రమ్మ మృతి పట్ల టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి సుబ్రమణ్యం, నేతలు ఆకుల రామకృష్ణ తదితర పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ముగ్గురు బైకు దొంగల అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లపూడి

వివిధ ప్రాంతాల్లో బైకులను అప హరిస్తున్న ముగ్గురు దొంగలను అరెస్టు చేశామని ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. గజ్జరం పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా బైకులు దొంగతనం చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. గజ్జరం గ్రామానికి చెందిన పూలపల్లి ఆనంద్, మార్పు వెంకటేష్, నల్లిమిల్లి కార్తీక్‌లను అరెస్టు చేశామని తెలిపారు. వీరి నుంచి ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మూడు బైకులు తాళ్లపూడి మండలానికి చెందినవి కాగా, మిగిలిన రెండు గోపాలపురం, పోలవరం మండలాలకు చెందినవిగా గుర్తించామని తెలిపారు. వీటిని కోర్టు ద్వారా యజమానులకు అందిస్తామని తెలిపారు.

హత్యకేసులో భర్త అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్ల పూడిలో ఇటీవల భార్యను హత్య చేసిన కేసులో భర్త ఆటపాకల వీర వెంకట సత్యనారాయణను అరెస్టు చేశామని కొవ్వూరురూరల్ సిఐ వైవి.రమణ తెలిపారు. మండలంలోని తాడిపూడి వద్ద నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కేదార్లంక శివారు వీధి వారి లంక గ్రామ శివారులో సారా తయారీ కోసం నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊటను బుధవారం ఎస్ఇబి అధికారులు ధ్వంసం చేశారు. ఎస్ఇబి, డిటిఎఫ్ , సిఐ కె.వీరబాబు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పల్లి భీమరాజు గ్రామ శివారులో సారా తయారీని సిద్ధం చేసిన రెండు డ్రమ్ముల్లోని 400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేశామన్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విఆర్ఒ వెన్నెటి రామకృష్ణ, మహిళా కానిస్టేబుల్ ఎం సైనజ్, ఎస్ ఇబి కానిస్టేబుల్స్ శ్రీనివాస రావు, వీరభద్రరావు పాల్గొన్నారు .

దస్తావేజులు పోయినవి

సీతానగరం మండలం, బొబ్బిలంక గ్రామానికి చెందిన పోలిన పద్మావతి, భర్త: వెంకన్న బాబు, బొబ్బిల్లంక గ్రామంలో సర్వే నెంబర్: 48/1Bలో 124 చదరపు గజాల స్థలానికి సంబంధించి దానపట్టా దస్తావేజులు డాక్యుమెంట్ నెంబర్: 381/98, డోర్ నెంబర్: 5-261. పోలిన నాగలీల పుష్పవతి, భర్త: వెంకట్రావు, బొబ్బిల్లంక గ్రామంలో సర్వే నెంబర్: 48/1Bలో 105 చదరపు గజాల స్థలానికి సంబంధించి దానపట్టా దస్తావేజులు డాక్యుమెంట్ నెంబర్: 383/98, డోర్ నెంబర్: 5-261కు చెందిన దస్తావేజులు పట్టుకొని బొబ్బిల్లంక నుండి సీతానగరం వెళ్ళుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికిన ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

పోలిన వెంకన్నబాబు
భర్త: వెంకట్రావు, డోర్ నెంబర్: 5-261,
బొబ్బిల్లంక, సీతానగరం మండలం
తూర్పు గోదావరి జిల్లా